

గీత వృత్తిని కాపాడేందుకు..

కల్లు గీత వృత్తిని కాపాడేందుకు రక్షణ కిట్లు అందజేస్తున్నట్లు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. - 6లో

సాగర్ సమాచారం



పూర్తిస్థాయి నీటిమట్టం : 590 అడుగులు	
ప్రస్తుత నీటి మట్టం	: 589.60 అడుగులు
ఇన్‌ఫ్లో	: 50,066 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	: 50,066 క్యూసెక్కులు
విద్యుదుత్పాదన కేంద్రం ద్వారా	: 28,826 క్యూసెక్కులు
కుడికాల్వ ద్వారా	: 9,274 క్యూసెక్కులు
ఎడమకాల్వ ద్వారా	: 9,166 క్యూసెక్కులు
ఏఎమ్మార్పీకి	: 2,400
వరద కాల్వకు	: 400

మూసీ సమాచారం



పూర్తిస్థాయి నీటి మట్టం : 645 అడుగులు	
ప్రస్తుత నీటి మట్టం : 644.40 అడుగులు	
ఇన్‌ఫ్లో	: 1,151 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	: 1,460 క్యూసెక్కులు
ఎడమకాల్వకు	: 243.90 క్యూసెక్కులు
కుడికాల్వకు	: 170.73 క్యూసెక్కులు

న్యూస్‌రీల్

మంత్రి ఉత్తమ్.. దసరా శుభాకాంక్షలు

భానుపురి (సూర్యాపేట): ప్రజలందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమల ఉత్తంకుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పాడిపంటలతో ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.

విజయానికి ప్రతీక దసరా

సూర్యాపేట టౌన్: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగను జరుపుకుంటున్నామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిజేశారు.

14న సమీకృత గురుకులానికి శంకుస్థాపన

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ నియోజకవర్గం లోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి ఈనెల 14న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. ఈ స్కూళ్లను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. హుజూర్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించి గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో స్థలాన్ని గుర్తించారు. అయితే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందడం.. ఆయన బిజీగా ఉండడంతో 11న చేపట్టాల్సిన శంకుస్థాపన జరగలేదు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ఈనెల 14న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన పూజ చేయనున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

● దసరా సందడి



సూర్యాపేటలో దసరా కొనుగోళ్ల సందర్భంగా జనంతో రద్దీగా మారిన అలంకార్ థియేటర్ రోడ్డు



ఓ వస్త్ర దుకాణంలో కొనుగోలుదారుల సందడి

● మహిషాసురమర్దినిగా..



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట సంతోషిమాత ఆలయంలో శుక్రవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

కుటుంబ సర్వే ముగిసింది.. నమోదు మొదలైంది

2,626 కుటుంబాల వివరాలు సేకరించిన అధికారులు

- నాలుగు చొప్పున మున్సిపల్ వార్డులు, గ్రామ పంచాయతీల్లో కొనసాగింపు
- రెండు రోజుల్లో ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ పూర్తిచేసేలా కార్యాచరణ



సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

నాగారం: ప్రతి కుటుంబానికి యూనిక్ నంబర్‌తో స్మార్ట్ కార్డు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే పూర్తయింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన నాలుగు గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీల్లోని నాలుగు వార్డుల్లో మొత్తం 2,626 కుటుంబాలను సర్వే చేశారు. ఈనెల 3 నుంచి 7తేదీ వరకు అధికారుల బృందాలు ఇంటింటి సర్వేను నిర్వహించాయి. ప్రొఫార్మాలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సర్వే చేసిన మొత్తం కుటుంబాల వివరాలను రెండు రోజుల్లో కంప్యూటీకరణ పనులు పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదించేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పేర్లలో తప్పులుంటే సరిచేసి..

ఇంటింటి సర్వేలో కుటుంబాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం అందించిన డాటానే ప్రామాణికంగా తీసుకున్నారు. నిర్దేశిత సమాచారంలోని వివరాలు వాస్తవమా కాదా అని నిర్ధారించుకుని వాటిని ఫారం–1లో నమోదు చేశారు. కుటుంబ సభ్యుల పేర్ల వివరాల్లో తప్పులుంటే సరిచేసి నమోదు చేసుకున్నారు. అంగీకరించిన కుటుంబాల ఫొటోను సేకరించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారంలో కొన్ని కుటుంబాలకు సంబంధించిన వివరాలు లేకుంటే ఫారం–2లో నమోదు చేశారు. పల్లెల్లో ఎంపీడీఓలు, మున్సిపల్ వార్డుల్లో కమిషనర్ల ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సర్వేను కుటుంబ యజమానిగా మహిళ పేరును నమోదు చేశారు.

ఆన్‌లైన్‌లో వివరాల నమోదు

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పూర్తికావడంతో ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ నమోదును ప్రారంభించారు. ఈ విధానంపై ఒక్కో పైలట్ గ్రామానికి ఇద్దరు టీం లీడర్స్, ఒక ఆపరేటర్‌కు అధికారులు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. అధికారులు ఆదేశాల మేరకు ఆయా మున్సిపల్, ఎంపీడీఓ కార్యాయాల్లో సేకరించిన వివరాలు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నారు. మీ సేవలోనే డాటా ఎంట్రీ డిజిటల్ ఫ్యామిలీ పేరులో సెపరేట్ పోల్డర్ క్రియేట్ చేసి అప్‌లోడ్ చేస్తున్నారు. రెండురోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రభుత్వ గైడ్ లైన్ ప్రకారం కార్డుల పంపిణీ చేయనున్నట్లు సమాచారం.

డిజిటల్ సర్వే వివరాలు ఇలా..

మండలం	గ్రామం	సర్వేచేసిన కుటుంబాలు
పెన్‌పహాడ్	నాగులపహాడ్	183
అనంతగిరి	యశ్వంతపురం	216
పాలకవీడు	రావిపహాడ్	159
మద్దిరాల	రామచంద్రాపురం	158
	మున్సిపాలిటీల్లో..	
సూర్యాపేట	37వ వార్డు	719
కోదాడ	30వ వార్డు	495
హుజూర్‌నగర్	4వ వార్డు	381
తిరుమలగిరి	9వ వార్డు	315

విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



తిరుమలగిరి: తొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సిరిసిల్ల రాజయ్య తదితరులు

- ఎమ్మెల్యే సామేల్, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి
- తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి తెలంగాణ సర్కార్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే 2,500 మంది విద్యార్థులకు అడ్మిషన్లు దక్కుతాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో సహకరిస్తున్నారన్నారు. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైందని, త్వరలోనే తుంగతుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎలుగుపల్లిలో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ పార్కుకు ఇప్పటికే స్థలం పరిశీలించామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని పేర్కొన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ, సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్.లత, సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, నాయకులు సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, జమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, మాజీ సర్పంచ్ శాతవాహనరావు, రాపాక సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయం



నాగటి నారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేట టౌన్: యూటీఎఫ్ ఉద్యమ నేత, దివంగత నాగటి నారాయణ సేవలు చిరస్మరణీయమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నాగటి నారాయణ తృతీయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాములు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నారాయణ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బి.ఆడమ్, సీహెచ్.రమేష్, లాలు, ఆర్.శ్రీను, బి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 300 మంది



జాయినింగ్ రిపోర్ట్‌లు అందజేస్తున్న కొత్త టీచర్లు

సూర్యాపేట టౌన్: డీఎస్సీ–2024లో ఉపాధ్యాయులుగా ఎంపికై నియామక పత్రాలు స్వీకరించిన 332 మంది అభ్యర్థుల్లో 300 మంది ఆర్డర్ కాపీలు అందజేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల డీఈఓ కార్యాలయంలో గురువారం 50మంది, శుక్రవారం 250 మంది అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీలు, జాయినింగ్ రిపోర్ట్‌లు అందజేసి సంతకాలు చేశారు. జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వని వారు ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే ఇవ్వాలని జిల్లా విద్యా శాఖ అధికారులు కోరుతున్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి : డీఎంహెచ్‌ఓ

మునగాల, మేళ్లచెరువు: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం వైద్యసిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన మునగాల, మేళ్లచెరువు మండల కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిష్టర్‌తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్లు సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఆయన వెంట మేళ్లచెరువు ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సీతామహాలక్ష్మి, అశోక్, సీసీ శ్రీనివాసరావు, సీహెచ్‌ఓ వినోద్‌కుమార్, సూపర్‌వైజర్లు కుమారి, వినోద్, రాములు, మునగాల సిబ్బంది ఉన్నారు.

డయేరియా తగ్గేవరకు వైద్యశిబిరం

హుజూర్‌నగర్ (చింతలపాలెం): డయేరియా పూర్తిగా తగ్గేవరకు వైద్యశిబిరం కొనసాగుతుందని డీఎంహెచ్‌ఓ కోటాచలం అన్నారు. శుక్రవారం చింతలపాలెంలో డయేరియా కేసులు నమోదైన నేపథ్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, రికార్డులను పరిశీలించారు. నూతన పీహెచ్‌సీకి స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది రాములు, నాగకళ్యాణి పాల్గొన్నారు.

గీత వృత్తిని కాపాడేందుకు రక్షణ కిట్లు



గీత కార్మికులకు రక్షణ కిట్లు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నకిరేకల్: కల్లు గీత వృత్తిని కాపాడేందుకు వారికి కాటమయ్య రక్షణ కిట్లు అందజేస్తున్నట్లు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బీసీ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడతలో భాగంగా 208 మంది గీత కార్మికులకు శుక్రవారం నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో రక్షణ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాటి చెట్టు పైనుంచి పడి ప్రమాదాల బారిన వారికి నెల లోపే ఎక్స్‌గ్రేషియా అందేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. మిగిలిన కార్మికులకు రెండవ విడతలో రక్షణ కిట్లు అందజేస్తామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ఆలోచన చేసి గీత కార్మికులను ప్రమాదాల బారి నుంచి రక్షించాలని కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి గీత కార్మికుడికి రక్షణ కిట్టు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రమేష్, ఎక్సైజ్ సీఐ మల్లయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత, వైస్ చైర్ పర్సన్ ఉమారాణి, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య, కల్లుగీత సంఘం అధ్యక్షుడు జానయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ యాదగిరి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: నియోజకవర్గ అభివృద్ధి కోసం తన పదవిని సైతం త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శుక్రవారం ఆయన శంస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు, చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, డీపీఓ మురళి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత, మాజీ జెడ్పీటీసీలు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పాశం సురేందర్ రెడ్డి, వీరమళ్ల భానుమతివెంకటేష్, మాజీ ఎంపీపీలు కర్నాటి స్వామి, తాడూరి వెంకట్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

రీజినల్ అలైన్‌మెంట్ మార్చాలి

చౌటుప్పల్ : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని భూనిర్వాసితులు శుక్రవారం కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. మొదట రూపొందించిన ప్రకారంగా కాకుండా పలుమార్లు అలైన్‌మెంట్‌ను మార్చారని, ఫలితంగా నిర్వాసితుల సంఖ్య, నష్టం విలువ భారీగా పెరిగిందని వాపోయారు. గత అలైన్‌మెంట్ ప్రకారం చౌటుప్పల్‌లో జంక్షన్‌కు 78ఎకరాల భూసేకరణకు నిర్ణయించారని, ప్రస్తుతం రూపొందించిన డంబెల్ ఆకారం జంక్షన్‌కు ఏకంగా 182 ఎకరాలు సేకరించేందుకు హద్దులు వేశారని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే గజ్వేల్, రాయగిరి, చౌటుప్పల్ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

- మా వద్ద BA లో తెలుగు, హిందీ Lit కొరకు ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, పి.జి, MBA, B.Tech, LLB, ITI డిప్లమా, ఫార్మసీ, B.Ed, B.PEd. అ.కై. సంప్ర॥ 9948131154. కోదాడ. [Y-1124891]

Real Estate

PLOT FOR SALE

- గజం 2500/– నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, కాటేజి, 30 పండ్ల మొక్కలు 30 ఎర్రచందనం మొక్కలతో 5 &10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా॥ గోల్డ్ కలదు. సంప్ర: 6304222202 [G-3174]
- SRM డ్రీమ్ సిటి DTCP వెంచర్ చర్లపల్లి నల్లగొండ మున్సిపాలిటి నందు 33x45=165 గజాల పడమర ఫేస్ ప్లాటు అమ్మబడును. ధర గజానికి 8000/– సంప్ర॥ 9666666762 [Y-1124883]
- చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 14000 చ॥గ॥ HMDA & RERA Approved లేఅవుట్ ఓపెన్ ప్లాట్స్. బ్యాంక్ లోన్ సదుపాయం. 6309527694 [SCA24000367]

HOUSE FOR SALE

- Independent House 150 Sq.yds, G+1, 4 Bed Rooms At Nandihills Colony, Near Bommalagudi, Hayathnagar. Rs. 94 Lacks. Ph: 9866424722, 9392090953. [HA-14848]

Wanted

- రెడీమెడ్ బట్టల షాపులోకి వర్కర్స్ కావలెను. పర్మినెంట్ & టెంపరరీ, కీర్తి క్రియేషన్స్, ప్రకాశం బజార్, నల్లగొండ. సంప్ర॥ 9247272429 [Y-1124896]
- ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662, 8977639663 [H-796283]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకు లను కోరడ మైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.